## తిరుమలేశ్వరుని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు

**కోవూరు, జూన7 ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆదివారం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు దర్శించుకున్నారు. స్వామివారికి దివ్యాశీస్సులు, కరుణాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై నిత్యం నిండుగా కురవాలని, అందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ఆ దేవుడిని కోరుకున్నారు.






# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జూన్ 7,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 44.254 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 250, ఎన్‌ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టా 3300 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 95.125మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నాపై నిందారోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

◆ ఎమ్మెల్యే నొక్కేసిన రూ.100కోట్లు ఇస్తే ఆయన కాళ్ళు కడుగుతా ◆ ఎమ్మెల్యేకి సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** కావలి ఎమెమల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి నాపై మోపిన నిందారోపణలను నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సవాల్ విసిరారు. కావలి వైసిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కావలి ఎమ్మెల్యే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఆయన చేసిన అనేక గ్రావెల్ దందాలను అమృత పథకంకు సంబంధించిన కాంట్రాక్టర్ సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బాలక్రిష్ణలతో ఉండేది ఎల్‌ఈడి స్క్రీన్‌లో చూపించడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు నేను అమృతపథకం నిధులు రూ.14కోట్లు మింగేశానని నిందలు చేశారని ప్రస్తుతం వాళ్ళ ప్రభుత్వం అధికారంలో ఉందని దమ్ము ధైర్యం ఉంటే ఆ నిధులపై విజిలెన్స్ ఎంక్వైరీ వేయించాలన్నారు. ప్రభుత్వం వచ్చి రెండేళ్ళు అవుతున్నా ఇప్పటి వరకు ఆ కాంట్రాక్టర్‌ను ఏమి చేయలేక నీకు తెలియకుండా మీ పార్టీ నాయకులే విజిలెన్స్ విచారణ వేయిస్తే అధికారులను, మీ నేతలను పంపించి ఎందుకు అడ్డుకుంటున్నావు అని అన్నారు. కావలిలో ఎమ్మెల్యే చేసిన ఒక్క మంచిపని చేయలేదని మహిళలు వద్దన్నచోట బార్డు ఏర్పాటు చేయడం దంపుడు మాటలు, అబద్ధపు వాగ్దానాలు అని మండిపడ్డారు. ముసునూరు మనీ స్కామ్‌లో రూ.100కోట్లు అవినీతికి పాల్పడింది ఎమ్మెల్యే అని ఆయన ఆరోపించారు. ఈ రూ.100కోట్లు దోపిడి సొమ్మును ప్రజలకు తిరిగి ఇచ్చేస్తే కావలి యానదిరెడ్డి విగ్రహం సాక్షిగా కాళ్ళు కడుగుతా అని అన్నారు. మా వైసిపి ప్రభుత్వంలో 126 ఎకరాలు కబ్జా అయ్యాయని అంటున్నావు అని ఇందులో కనీసం 50ఎకరాలనైనా ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయారన్నారు. ఆ కబ్జారాయుళ్ళు నీకు కప్పం కట్టి నీ చుట్టూనే తిరుగుతున్నారని ఒకవేళ ఆ భూమిని స్వాదీనం చేసుకున్నా నీ కాళ్ళు కడిగేందుకు నేను సిద్ధం అని సవాల్ చేశారు. ఎమ్మెల్యే వచ్చిన ఏడాది కాలంలోనే నియోజకవర్గంలో రౌడీయిజం పెరిగిపోయిందని విమర్శింఆరు. ఒక సామాజిక వర్గానికి చెందిన నేతను బెదిరించారని, మరో సీనియర్ నేతను బూతులు తిట్టారని ధ్వజమెత్తారు. పాపం టిడిపి కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ సుబ్బానాయుడును ఏకంగా కాటికే పంపించావు అని ఆరోపించారు. పేపర్ల వారి పాలెంకి తాగేందుకు నీటిని అడిగితే టిడిపి కార్యకర్తను చెంప చెల్లుమనిపించావు అని అన్నారు. మాటలు ఎక్కువ పని తక్కువ అని సాక్షాత్తూ సిఎం చంద్రబాబునాయుడు చెప్పినా నీకు బుద్ధి రాలేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షం ఆరోపణలకు అధికారపార్టీ కూటమి నేతలు స్పందించాలి అలా కాకుండా పెయిడ్ బ్యాచ్ స్పందించడం విడ్డూరం అని అన్నారు. జువ్వలదిన్నె బోట్ల వ్యవహారంలో మత్స్యకారులను అడ్డుపెటుటకొని బీద సోదరులపై ఎమ్మెల్యే కుట్రలు పన్నారని ఆ రికార్డులన్నీ బీద మస్తాన్‌రావు వద్దకు చేరాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ కుట్రలన్నీ బయటపడుతాయన్నారు. నీ దోపిడీలు దుర్మార్గాలు బయటపడతాయనే భయంతోనే నాపై తప్పుడు మర్డర్ కేసులు పెట్టించావు అని అన్నారు. ఎమ్మెల్యే రెండున్నర సంవత్సరానికి మాత్రం ఎమ్మెల్యే అని అదికూడా సంగం నియోజకవర్గానికి మాత్రమేనని అల్లూరు, దగదర్తి మండలాలకు వెళ్ళే పరిస్థితి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో పొరపాటున నీకు మళ్ళీ టికెట్ వస్తే నేను 60వేల ఓట్ల భారీ మెజారీతో గెలవడం తథ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబం కోసం, అన్నదమ్ముల కోసం లక్ష్మణుడు లాగా ఊడిగం చేశా

- దౌర్జన్యం, దౌర్భాగ్య పాలన ముగిసి విజయానికి రెండేళ్లు
- అన్ని విధాలుగా నన్ను అణగతొక్కడానికి నా కుటుంబమే కుట్ర చేసింది
- మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సంచలన ఆరోపణ



**ఉదయగిరి, జూన్ 7, ప్రభాతవార్త** ఆదివారం ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఉదయగిరిలోని వారి క్యాంపు కార్యాలయంలో పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని సూపర్ సిక్స్ పథకాల్లో అమలు చేస్తూ, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ల పంపిణీ, అన్నా క్యాంటీన్ ఇలా చెప్పిన అనేక పథకాలు ప్రభుత్వం చేస్తుందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని భవిష్యత్తు తరాల అవసరాలు దృష్టిలో పెట్టుకొని అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును మా ప్రభుత్వంలో పూర్తి చేయబోతున్నామని ఇది మాటలు ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెట్టడం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేనటువంటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైన దానికి వెన్నుపోటుకు రెండేళ్లని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కారక్యక్రమం చేస్తుందని ప్రజలందరూ ఛీ కొడుతున్నారని అన్నారు. వెన్నుపోటుకు రెండేళ్ల కాదని, దుర్మార్గం, దౌర్భాగ్య పాలన పోయి విజయానికి రెండేళ్లు అయిందని ప్రజలు అంటున్నారని వారు తెలియజేశారు. వెన్నుపోటుకి కేరాఫ్ అడ్రస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తన సొంత చెల్లి తన కోసం పడిన కష్టాన్ని గుర్తించకుండా చేసింది వెన్ను పోటు, ఎమ్మెల్యే పదవులు రాజీనామా చేసి తన కోసం, తన పార్టీ కోసం నిలబడినటువంటి నాకు చేసింది వెన్నుపోటు, తాత్కాలిక ఆనందాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు చేసింది వెన్నుపోటు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మహానుభావుడు పేరును ఖరాబ్ చేసినటువంటి వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సంఘం ఎస్ఐఆర్‌ని తీసుకొని దేశంలో అక్రమంగా ఉన్నటువంటి ఓట్లు తొలగింపు పక్రియ జరుగుతుంటే దానికి సంబంధించి ఉదయగిరి నియోజకవర్గంలో కార్యక్రమం పెట్టి ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి మీద మాట్లాడిన మాటలు సరైనవి కాదని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉండి రాజకీయం చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి ముందు ఇల్లు చక్కబెట్టుకోవాలని, మేకపాటి కుటుంబానికి గౌరవం తెచ్చింది నేనని, మేకపాటి కుటుంబాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోయింది నేనని, కేఎంసీ కంపెనీ కోసం పని చేసింది నేనని, ఈ మెట్ట ప్రాంతంలో ప్రజలు మేకపాటి కుటుంబం మీద అభిమానం చూపుతున్నారని కారణం చంద్రశేఖర్‌రెడ్డి అని అన్నారు. లక్ష్మణుడు లాగా అన్నదమ్ములకి, కుటుంబానికి ఊడిగం చేస్తే రాజకీయంగా ఆర్థికంగా పేరు ప్రతిష్ఠలను తగ్గించే విధంగా నా కుటుంబమే నా మీద కుట్ర పన్నిందని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నేను చేసుకున్న వివాహాలను బూచిగా చూపించి అగౌరీ పాలన చేయాలని పక్కా పథకం రచించారు అని, ముగ్గురు అన్నదమ్ములను కూర్చొని అనుకున్న విధంగా నాకు ఇవ్వాల్సినటువంటి ఆస్తులు ఇవ్వకుండా, రక్తసంబంధానికి విలువ ఇవ్వనటువంటి వ్యక్తులు రాజగోపాల్‌రెడ్డి, రాజమోహన్‌రెడ్డి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏం తప్పు చేస్తే నాపైన ఈ విధంగా కుట్ర చేశారని, ఉదయగిరి బస్టాండ్ సెంటర్ సాక్షిగా ప్రతి విషయానికి సమాధానం చెప్పడానికి నేను సిద్దంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాలు చేయడం, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో ఒక విధ్వంసం సృష్టించాలని ప్రభుత్వం మీద ప్రజల్లో వస్తున్నటువంటి మంచి స్పందనను చెడగొట్టాలని అమరావతికి వస్తున్నఆదరణ తగ్గించాలని, మావిగన్, మావి గొడ్డలి అని చెప్పి తెలివి తక్కువ మాటలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధ్వంసం చేయాలని చూస్తున్నారని, ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుర్తురాని మావిగన్ ఈనాడు ఎందుకు గుర్తొచ్చింది జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడం కేవలం ఎన్డీఏ ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు సారథ్యంతోనే సాధ్యమని 2029లో మళ్లీ జెండా ఎగరేస్తామని నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిగా ముందు కెళ్తామని తెలియజేశారు.

## ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై అవగాహన సదస్సు





- ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే

**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో, పార్టీ నాయకుల్లో అవగాహన పెంపొందించేందుకు ఆదివారం స్తానిక దొడ్ల మనోహర్‌రెడ్డి, నారాయణ కళ్యాణ మండపంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు జయంతిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా తీసుకవాల్సిన చర్యలు, తప్పుల సవరణ చిరునామా మార్పులు వంటి అంశాలపై నాయకులకు వివరణ ఇచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని నాయకులకు సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఓటుహక్కు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పట్టణ, మండలపార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, టిడిపి నాయకులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ క్లస్టర్లు, వార్డు, గ్రామ పంచాయితీ అధ్యక్షులు,సెక్రటరీలు టిడిపినాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాల చెరువులో సామూహిక యోగాకు విశేష స్పందన

◆ సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధం ◆ జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు





**నెలూరు-కలెక్టరేట్, జూన్ 7, ప్రభాతవార్త :** యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని చాటి చెబుతూ నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమానికి నెల్లూరులో విశేష స్పందన లభించింది.ఆదివారం స్వర్ణాల చెరువు ట్యాంక్ బండ్ వద్ద ఇరుగాలమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అధిక సంఖ్యలో యోగాభ్యాసకులు పాల్గొని యోగా సాధన చేశారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజలతో కలిసి యోగాసనాలు ఆచరించారు. స్వర్ణాల చెరువు ప్రాంతం యోగ సాధకులతో కళకళలాడింది.

**మనసును శరీరంతో అనుసంధానించే అద్భుత ప్రక్రియ యోగా : జేసీ** ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగ అని పేర్కొన్నారు. చంచలమైన మనసును ఏకాగ్రతతో శరీరంలో నిలిపి ఉంచే ప్రక్రియ యోగ అని తెలిపారు. శరీరం, మనసు ఒకే లక్ష్యంపై కేంద్రీకృతమైతే మనిషి అద్భుత విజయాలు సాధించగలడని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా నలుమూలలకు విస్తరించేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల దినచర్యలో యోగాను భాగం చేయడమే యోగాంధ్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా అనారోగ్యాలకు దూరంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. యోగాంధ్ర2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 8న రామతీర్థం బీచ్ వద్ద, జూన్ 12న రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో థీమాటిక్ యోగా, జూన్ 16న రామతీర్థం బీచ్‌లో, జూన్ 17న స్వర్ణాల చెరువు వద్ద ప్రత్యేక పర్యాటక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో భారీ స్థాయిలో సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగా గురువులు ముత్యాల రవీంద్ర, సలీనా పర్యవేక్షణలో యోగాభ్యాసకులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, ఐటిడిఏ పీఓ శ్రీనివాసరావు, ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, మున్సిపల్ కార్పొరేషన్ డీడీ మాధురి, మెప్మా, డీఆర్డీఏ పీడీలు కిరణ్ కుమార్, నాగరాజ కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 8 నెలలుగా వైద్యుని సీటు ఖాళీ

◆ ఫుల్ స్టాక్‌లో మందులు.. పట్టించుకోని ఆయుష్ ఉన్నతాధికారులు ◆ జిల్లా కలెక్టర్‌గానీ, ఎమ్మెల్యేగానీ స్పందించిలి





**కోవూరు, జూన్ 7, ప్రభాతవార్త :** కరోనా వచ్చిన తర్వాత ఆయుర్వేద వైద్యానికి ప్రజల్లో మంచి పేరు వచ్చింది. ఈ మందులు వాడితే సాధ్యమైనంత వరకు పలు రోగాలు నయం అవుతాయనే నమ్మకం వారిలో బలంగా ఉంది. కరోనా తర్వాత ఆయుర్వేద వైద్యశాలకు వచ్చే రోగుల సంఖ్య ఘననీయంగా పెరగసాగింది. కోవూరు నియోజకవర్గ మండల కేంనద్రమైన కోవూరు సామాజిక ఆరోగన కేంద్రంలో ప్రత్యేకంగా యుర్వేద వైద్యశాలను ఆయుష్ శాఖ ద్వారా ఏర్పాటు చేసి ఉన్నారు. గతంలో ఈ వైద్యశాలలో ఆయుర్వేద వైద్యునిగా పనిచేస్తున్న డాక్టర్ గంగాధర్ రోగులకు ఎన్నో మెరుగైన సేవలు సలహాలు, సూచనలు అందించి ఈ వైద్యశాలకు రోగుల సంఖ్య పెరిగేందుకు దృష్టి పెట్టారు. తీరా ఆయన పదవీ విరమణ చేసి 8 నెలలు కావస్తున్నా ఈ వైద్యశాలకు ఆయుష్ ఉన్నతాధికారులు ఇన్‌చార్జిగా వైద్యుడిని గానీ, పర్మినెంట్‌గా డాక్టర్‌ను గానీ వేసిన దాఖలాలు లేవు. ఫలితంగా ప్రతి రోజూ ఈ వైద్యశాలకు ఆయుర్వేద వైద్యం కోసం రోగులు వచ్చి ఉసూరుమంటూ తిరిగి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.

**ఫుల్‌స్టాక్‌లో మందులు** గత 8 నెలలుగా ఈ ఆయుర్వేద వైద్యశాలలో మందులు ఫుల్‌స్టాక్‌లో ఉన్నాయి. కనీసం వాటిని రోగులకు అందించాలంటే తప్పనిసరిగా వైద్యుల అవసరం ఉంది. ఇక్కడ కాంపౌండర్ తదితరులు ఉన్నా వారికి మందులు ఇచ్చే అధికారం లేకపోవడంతో గత 8 నెలలుగా ఆస్పత్రిలో ఉన్న కుర్చీ ఖాళీగా దర్శనమిస్తోంది. కనీసం కోవూరు పక్కనే ఉన్న రామన్నపాలెం, గంవరం, ముదివర్తి గ్రామాల్లో ఆయుర్వేద వైద్యులు ఉన్నారు. కనీసం వారిని అయినా వారానికి 3 రోజులు కోవూరులో విధులు నిర్వహించేలా చ్యలు చేపట్టాల్సి ఉన్నా ఎందుకో వారికి కోవూరుకు వైద్యుడిని వేయాలనే ఆలోచన లేకపోవడం గమనార్హం.దీనిపై ఎన్నిమార్లు ఆయుష్ ఉన్నతాధికారులను సంప్రదించినా ఫలితం లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్‌గానీ, ఎమ్మెల్యేగానీ స్పందించి ఆయుష్ వైద్యశాలకు ఇన్‌చార్జిని గానీ, పర్మినెంట్ వైద్యుడిని నియమించాలని ఆయుర్వేద రోగులు కోరుతున్నారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు



**నెల్లూరు , జున్ 7 ప్రభాతవార్త విద్య** ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని జనసేన పార్టీ కమిటీలని రద్దు చేయటం జరిగిందని ఆ పార్టీ అదినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవణ్ కల్యాణ్ పేర్కొనారు . ఆదివారం ఈమేరకు ప్రెస్ నోట్ ను విడుదల చేశారు. జిల్ల నాయకులలో క్రమశిక్షణ లోపించడం, పార్టీ విధి విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ మద్దతుదారుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నాయకుల మధ్య విభేదాలు, క్రమశిక్షణరాహిత్యం వల్ల కార్యకర్తలు ఇబ్బందిపడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు . ఈ క్రమంలో జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి కమిటీలను రద్దు చేయాలని నిర్ణయించామని ,జిల్లా సమన్వయ బాధ్యతలు చూస్తున్నవారితోపాటు, కమిటీలలోని ఇతర సభ్యులను బాధ్యతల నుంచి తప్పించడం జరిగిందన్నారు . ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందన్నారు . క్రమశిక్షణ లేని చోట వ్యవస్థను సక్రమంగా నిర్వహించలేమని, అందుకే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నరు . కొద్ది రోజుల క్రితమే ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీని రద్దుపరిచామని , అదే తరహా నిర్ణయాన్ని నెల్లూరు జిల్లా కమిటీ విషయంలోనూ తీసుకున్నామని తెలిపారు . కొత్త కమిటీని నియమించే వరకూ ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ వ్యవహారాలను కేంద్ర కార్యాలయం పర్యవేక్షిస్తుందని ఆయన ఆ ప్రకటనలో స్పష్టం చెసారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెలూరు-కలెక్టరేట్, జూన్ 7, ప్రభాతవార్త :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా తాటిపర్తయ్య గ్రామోత్సవం



**వెంకటాచలం జూన్ 7 ప్రభాతవార్త** మండల పరిధిలోని తాటిపర్తి పాలెం గ్రామంలో తాటిపర్తయ్య గ్రామ దేవత ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా తాటిపర్తయ్య దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. మొదటిరోజు గంగమ్మ కొలుపు, రెండో రోజు బోనాలు, చివర రోజైన ఆదివారం తాటిపర్తి గ్రామస్తులందరూ కలిసి పొంగలి బెట్టి ముక్కులు తీర్చుకున్నారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు తాటిపర్యను గ్రామంలో అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీసుకొని తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ ఉత్సవాలను దగ్గరుండి అత్యంత వైభవంగా నిర్వహించిన దాతలు , గుమ్మ మోహన్, గుమ్మా కిష్టయ్య, మాడ పెంచలయ్య, చిన్న గొల్ల నిక్కదల సీనయ్య, వలస మధు,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి తిరుపతమ్మకు సిఎం సహాయనిధి మంజూరు చేయాలి



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** : కావలిలోని 26వ వార్డులో నివసిస్తున్న పేద రైతు కుటుంబానికి చెందిన లక్ష్మీ తిరుపతమ్మ అనే ఇంజనీరింగ్ విద్యార్థిని వింత వ్యాధితో భాదపడుతోందని ఆమెకు సిఎం సహాయనిధి మంజూరు చేయాలని ఆదివారం కావలి ఉమెన్ పోర్స్ సభ్యులు సి.శారద, జి.లావణ్య, ఎస్‌కె.ఫాతిమా, ఎం.పార్వతి శంకర్, ఎస్‌కె నూర్జహాన్, ఎం.కవిత, టి.విద్యావతి తదితరులు కోరారు. లక్ష్మీ తిరుపతమ్మకు నెలకు రూ.10 వేలకు పైగా ఖర్చు అవుతుందని ఆమె తల్లిదండ్రులు అప్పుచేసి వైద్యం చేయించుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే ఎందరో అవసరార్థులకు ప్రతినెల సిఎం రిలీఫ్‌పండ్‌చే ఆర్తిక సాయం అందజేస్తూ ఉన్నారన్నారు. గతంలో లక్ష్మీ తిరుపతమ్మ తల్లిదండ్రులు కావలి ఎమ్మెల్యేని కలసి తమసమస్యను విన్నవించుకోవడం జరిగిందన్నారు. కావలి ఉమెన్ పోర్స్ సభ్యులు ఆర్డీఓను కలసి లక్ష్మీ తిరుపతమ్మచే వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ విద్యార్థినికి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనింది నుంచి ఆర్థికసాయం అందించాలని సామాజిక పెన్షన్ పథకాన్ని అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు తహశీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల వేదిక



**కొడవలూరు, జూన్ 2, ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల ప్రజా వేదిక్ష కార్యక్రమాన్ని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి తెలిపారు. భూ సమస్యలు, ప్రభుత్వ పథకాలు, రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు తదితర అంశాలకు సంబంధించి మండల ప్రజలు తమ వినతులను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించాలని ఆమె సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ వేదికను మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలి



**కోవూరు, జూన7 ప్రభాతవార్త :** ప్రాథమిక స్థాయిలో విద్యను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పరిశీలకులు శారద కుమారి తెలిపారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ శిక్షణా తరగతులను ఆదివారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆట పాటలతో కూడిన విద్యను ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు అందించాలన్నారు. తద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వెలికి తీసేందుకు ఈ శిక్షణ పూర్తిస్థాయిలో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు రెండవ తరగతి పూర్తి చేసి మూడవ తరగతి చేరే లోపు ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత ప్రభుత్వం ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు ఒక పటిష్టమైన ప్రణాళికాబద్ధమైన విద్యను అందించాలనే ఈ శిక్షణా తరగతులను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆమె శిక్షణలోని ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి సుధీర్‌బాబు, డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర నాయక్, ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ, రాష్ట్ర పరిశీలకులు కోదండరామయ్య, కేఆర్‌పీ మానస, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసనగా రాస్తారోకో



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం మే నెలలో 11రోజుల్లో నాలుగుసార్లు డీజల్, పెట్రోల్ ధరల పెంపుకు నిరసనగా ఈనెల 9న పట్టణంలో రాస్తారోకో నిర్వహించడం జరుగుతుందని వామపక్ష పార్టీల నేతలు తెలిపారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినసమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, అడ్వకేట్ కరవధి భాస్కర్, సిపిఎం నాయకులు జి.మధుసూదన్‌రావు, బి.క్రిష్ణయ్య తితర నాయకులు మాట్లాడారు. పెట్రోల్, డీజల్ మొ దటిదశలో లీటర్‌కు మూడురుపాయలు పెంచిందని తిరిగి దశలవారీగా ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని తెలిపారు. వాణిజ్య గ్యాస్ ధరను భారీగా పెంచి చిన్న వ్యాపారుల జీవితాలను వీధుల్లోకి నెట్టిందని ఇది కేంద్ర ప్రభుత్వానికి ఇలా పెంచడం ఏ మేరకు న్యాయమని ప్రశ్నించారు. ఇంకా వీటిని పెంచాలని ప్రభుత్వం ప్రయతానలు చేస్తున్నదని 12సంవత్సరాల పాలనలో వైఫల్యాన్ని కప్పిపుచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తొందనానరు. ఇప్పటికే అన్ని రకాల నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఇలా బారాలను మోపి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## నెల్లూరు రైల్వే పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**నెల్లూరు క్రైం, జూన్ 7, ప్రభాతవార్త:** నెల్లూరు రైల్వే స్టేషన్ పరిధిలోని వేదాయపాలెం నెల్లూరు రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు నెల్లూరు సౌత్ స్టేషన్ సమీపంలో గుర్తించారు. ఆదివారం ఉదయం సమయంలో రైలు పట్టాలు దాటుతుండగా, ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతుడి వయస్సు సుమారు 35 నుండి 40 ఏళ్ల మధ్య ఉంటుందని, చామనఛాయ రంగులో ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉండగా, ఘటనా స్థలంలో మృతుడిని గుర్తించేందుకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. మృతుడు తెలుపు రంగు ఆఫ్ హ్యాండ్స్ షర్టు, దానిపై పచ్చ రంగు డిజైన్ కలిగిన ఫుల్ హ్యాండ్స్ షర్టు, బ్లూ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. నెల్లూరు రైల్వే స్టేషన్ డ్యూటీ స్టేషన్ మాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, జీఆర్‌పి ఎస్సై ఎన్. హరిచందన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వెంటనే నెల్లూరు రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

## కండలేరులో 37.320 టీయంసీల నీటిమట్టం

రాపూరు),జూన్7(ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయానికి 37.320 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జలాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హై లెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 1280 క్యూసెక్కులు,హెడ్ రెగ్యులేటర్ పవర్ హౌస్ ద్వారా 715 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2095 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## వేదగిరి నిత్యాన్నదాన పథకానికి రూ. 5000 విరాళం



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – అగ్రికల్చర్** నెల్లూరు జిల్లా గంగవరం వాస్తవ్యులు ఎం శ్రీధర్ నాయుడు దంపతుల కుమారుడు శివనాదం నిహిత్ ఆదివారం శ్రీ వేదగిరి లక్ష్మినరసింహ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి 5000 రూపాయల విరాళం అందజేశారు. చెక్కు రూపంలో ఈ విరాళాన్ని అందజేసినట్టు ఆలయ ఈవో వేమూరి గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థానం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చక స్వాములు మాధవ గిరి కృష్ణమాచార్యులు, మాధవగిరి నరసింహమూర్తి, మాధవగిరి అప్పలాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లిలో సీతారాములు ఉత్సవాలు ముగింపు

**- పోలేరమ్మకు గంగమ్మకు పొంగళ్ళు**



**ఉదయగిరి, జూన్ 7, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా పోలేరమ్మకు, గంగమ్మకు పొంగళ్ళు ఘనంగా నిర్వహించారు. తొలి రోజు ఉదయం సీతారాముల కళ్యాణం రాత్రి కులుకు భజనలు అనంతరం సీతారాముల ఊరేగింపు భక్తిశ్రద్దలతో నిర్వహించనున్నారు. ఆదివారం గ్రామ దేవత పోలేరమ్మకు పొంగళ్ళు పండుగ జరిపారు. రెండు రోజుల పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు గణపతి పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులు దేవుని దర్శించుకోవాలని ఆలయ కమిటీ తెలిపారు.

## తారు రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిల్లకూరు, జూన్ 7, ప్రభాతవార్త** నేషనల్ హై వే 16 నుండి 4 కోట్ల రూపాయల ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో 2.12 కి.మీ పొడవున ఆదివారం పునపరి వారి పాలెం గ్రామం వరకు వేసిన బిటి (తారు రోడ్) రోడ్‌ను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మెన్ తానంకి నానాజీతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునిల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామాభివృద్ధి సిఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని కొనియాడారు. త్వరలో అన్ని గ్రామాలకు రోడ్డును ప్రారంభించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెన్వర్ రొయ్యల పరిశ్రమ డైరెక్టర్ గంట మధు కృష్ణ, మండల మట్టం శ్రావణి రెడ్డి, అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నాయకులు సురనయిని రామచంద్రరావు, చిట్టి నారాయణ, దాసరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

**- చిన్న చెరుకూరులో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు**

**- విజేతలకు నగదు బహుమతులు**



**తోటపల్లి గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త** మండలంలోని చిన్న చెరుకూరు గ్రామంలో విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జట్లకు నగదు బహుమతులు అందజేశారు. జనసేన పార్టీ నేత శ్రీపతి రాము ఆధ్వర్యంలో మొత్తం 68 జట్లు పాల్గొన్న ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నెల్లూరు రూరల్ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చిట్టమూరు ప్రేమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువతలో విద్యతో పాటు క్రీడా స్ఫూర్తి కూడా ఎంతో అవసరమన్నారు. గ్రామీణ ప్రాంత యువతలో ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. జనసేన నేత శ్రీపతి రాము ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర మాట్లాడుతూ శ్రీపతి రాము వరుసగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తూ యువతలో క్రీడా చైతన్యం పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా క్రీడారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌లో సెవెన్ హిల్స్ జట్టు ప్రథమ స్థానం, ఏడుకొండలు జట్టు ద్వితీయ స్థానం, విక్కీ లెవన్స్ జట్టు తృతీయ స్థానం సాధించాయి. వ్యక్తిగత విభాగాల్లో అఖిల్ బెస్ట్ బౌలర్, కృష్ణబాబు బెస్ట్ బ్యాట్స్‌మన్ అవార్డులను అందుకున్నారు. విజేతలకు అతిథులు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీపతి రాము, ఏడుకొండలు, శ్రీను, సందీప్, వివేక్, సుదర్శన్, రాహుల్, ముకుంద, సాయి సందీప్‌తో పాటు టీడీపీ మండల అధ్యక్షుడు కోణతం రఘుబాబు, కమతం జగదీష్, క్రీడాకారులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి: ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్




**తోటపల్లి గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త:** పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మండల కేంద్రంలోని ఎన్‌డీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ వి.ఎస్. కృష్ణ ప్రసాద్ కోరారు. కళాశాలలో గణిత, జీవశాస్త్ర, వాణిజ్య విద్యా విభాగాలు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నామమాత్ర ప్రవేశ రుసుము మినహా ఇతర ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, శాస్త్ర విభాగ విద్యార్థులకు ప్రయోగ రికార్డులు, మార్గదర్శక పుస్తకాలు అందజేయడంతో పాటు ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, విశాలమైన ఆటస్థలం, ప్రయోగశాలలు కళాశాల ప్రత్యేకతలని చెప్పారు. గత విద్యా సంవత్సరంలో కళాశాల 92 శాతం ఉత్తీర్ణత సాధించిందని, విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకొని ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని ఆయన కోరారు.

## జూన్ వచ్చినా సెగలే !

## వేడి వాతావరణంతో ప్రజల అవస్థలు



**కోట,జూన్7 ప్రభాతవార్త** ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. జూన్ నెల వచ్చినా వేడి సెగ తగ్గలేదు. ఉక్కపోత, వేడి వాతావరణంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతు న్నారు. మధ్యాహ్నం ప్రధాన రహదారులు, వీధులు నిర్మాను ష్యంగా మారుతున్నాయి. కాంక్రీట్ గృహాల్లో సాయంత్రం,రాత్రుల విపరీతమైన వేడి వల్ల ఉండ లేకపోతున్నారు. ఎండల తీవ్రత కొనసాగుతూనే ఉంది. బయటకు రావాలంటే జనం బయపడుతున్నారు. మే మూడో వారంలో రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రత కోట లో 46.9 డిగ్రీలు నమోదైంది. వరుసగా 45 డిగ్రీలు ఉండటంతో ప్రజలు అల్లాడిపోయారు. తర్వాత ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఆడపా ఆదడపా జల్లులు కురవటంతో వాతావరణం కొంత చల్లబడి మండల వాసులు ఉపశమనం పొందారు. జూన్ వచ్చింది. ఎండలు తీవ్రత తగ్గుతుందని అందరూ భావించారు. కానీ మళ్లీ ఠారెత్తిస్తున్నాయి.ఉక్కపోతతో పిల్లలు, మహిళలు వృద్దులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నైరుతి రుతుపవనాలు వచ్చి వర్షాలు కరిస్తేనే ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ బారినపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవావలని వైద్యులు సూచిస్తున్నారు. నీరు కొబ్బరినీరు, మజ్జిగ, నిమ్మరసం ఎక్కవగా తాగాలని ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బయట తిరగరాదని కోట మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్.డోమో ప్రియరావు తెలిపారు.వడ దెబ్బ లక్షణాలు కనిపిస్తే తక్షణమే ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## రాజకీయ పార్టీలకు అతీతం



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – సిటీ:** రాజకీయ పార్టీలకు అతీతంగా ఆదివాసీలకు అండగా నిలవాలని తమ అభిమతమని, రాష్ట్రంలో అన్నింటా వెనుకబాటుతనంతో చాలీచాలని బ్రతుకుల మధ్య గిరిజనుల సంక్షేమం సాధికారత లక్ష్యంగా ఏపీ గిరిజన సంక్షేమ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ పనిచేస్తుందని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పాలకీర్తి రవి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ జీవన విధానంలో ఎదురయ్యే అనేక రకాల కష్టాలను మౌనంగా భరిస్తూ నోరు మెదపకుండా, గొంతెత్తి ప్రశ్నించకుండా ముందుకు సాగుతున్న శాంతి స్వభావులు ఆదివాసీలు (గిరిజనులు) అని అలాంటి నిబద్ధత కలిగిన గిరిజనుల పట్ల చులకన భావంతో కూడిన వ్యవహార శైలి మనోభావాలకు భంగం వాటిల్లె పదప్రయోగంతో ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, ప్రాంతాలకతీతంగా పోరాటాలతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనాదిగా తాము నమ్ముకున్న రాజకీయ పార్టీ నాయకులకు వీర విధేయులుగా ముందుకు సాగుతున్న గిరిజనులను ఎన్నికల సమయంలో కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే వాడుకుంటున్న కొన్ని రాజకీయ పార్టీలు గద్దెనెక్కిన తరువాత నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ఆదివాసీలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచుతుండడం అత్యంత బాధాకరమన్నారు. మారుతున్న కాలంతో పాటు సాంకేతికత దినదినాభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో గిరిజనుల్లో కూడా నిరక్షరాస్యత గణనీయంగా తగ్గటం తోపాటు అక్షరాస్యత శాతం చైతన్యం పెరగడం శుభపరిణామమన్నారు. గిరిజనుల్లో పెరుగుతున్న విద్యావంతుల శాతాన్ని దృష్టిలో ఉంచుకొని విద్య, వైద్య, ఉపాధి రాజకీయ రంగాల్లో సముచిత స్థానాల తో ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందన్నారు. అదేవిధంగా 1/70 యాక్ట్‌తో ఆదివాసీలకు పొంచి ఉన్న ముప్పు పై ఏమాత్రం నోరు మెదపని కొన్ని ఆదివాసి సంఘాల తీరు గమనార్హ మన్నారు. ఈ యాక్ట్ పై తమకు న్యాయం చేయాలంటూ ముందడుగు వేసిన గిరిజనులు సుప్రీంకోర్టును ఆచరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా పట్టణ కేంద్రాలతో పాటు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కటిక దారిద్రం అనుభవిస్తున్న అమాయక నిరుపేద గిరిజనులను అక్కున చేర్చుకొని వారి అభివృద్ధి, సంక్షేమం సాధికారతల కొరకు కృషి చేసే రాజకీయ పార్టీలకే స్థానిక సంస్థల తోపాటు సార్వత్రిక ఎన్నికల్లోనూ యావత్ గిరిజన జాతి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా పాలకీర్తి రవి స్పష్టం చేశారు. ఆదివాసీ బంధువా, ఇది సూక్ష్మంగా పరిశీలించు. నీ హక్కును ఎలా కాజేస్తున్నారో ఒక్కసారి కళ్ళు తెరిచి చూడాలని ఏపీ గిరిజన సంక్షేమ సంఘం జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పాలకుర్తి రవి పిలుపునిచ్చారు. శాసనసభ సీట్లు 6.5 శాతం లెక్కల మోసం, రాజ్యాంగ ఉల్లంఘన రాష్ట్ర యూనిట్‌గా ఎస్టి రిజర్వేషన్ 6.5 శాతం 100 స్థానాలకు 6.5 శాతం 6 శాసనసభ స్థానాలుగా రాజకీయ పార్టీలు నేతలు లెక్కలు వేసుకుంటున్నప్పటికీ అసలు లెక్క మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 175 స్థానాలు ఉండగా 175 కి 6.5 శాతం అనగా 11.37 స్థానాలు రావాల్సి ఉందన్నారు. ఈ ప్రకారం మనకు రావాల్సిన ఆ 5 స్థానాలు ఎక్క? అంటూ ప్రశ్నించారు. 100 స్థానాల లెక్క చెప్పి, 75 స్థానాల వాటా నొక్కేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 332, ఆర్టికల్ 14 ప్రకారం స్పష్టమైన ఉల్లంఘన అని ఇది అంకెల గారడి కాదని,ఆదివాసీల రాజకీయ ప్రాతినిధ్య హక్కును హత్య చేయడమేనన్నారు.

**– స్థానిక సంస్థల విషయానికొస్తే** స్థానిక యూనిట్ అనే విషప్రయోగం కన్ను తగలకుండా చాప కింద నీరులా కొనసాగుతుందని.. శాసనసభకు స్టేట్ యూనిట్ స్థానిక సంస్థలకు స్థానిక యూనిట్‌లుగా విభజించి పాలించడం జరుగుతుందన్నారు. దీని అర్థం మీ మండలంలో ఎస్టి జనాభా తక్కువ అని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లు ఎగనామం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో 6.5 శాతం ఉన్న గిరిజనులకు, స్థానికంగా 1 శాతం ఉన్నారని పంచాయతీలో ఉనికే లేకుండా అన్యాయం చేస్తున్నారని ఇది ఆర్టికల్ 243డి స్ఫూర్తికి విరుద్ధమన్నారు. తరాలనాటి వ్యత్యాసాన్ని నేటి వ్యవస్థ కొనసాగిస్తోందన్నారు.

**– భవిష్యత్ కార్యాచరణ విజయవాడ మేధోమథనం**

ఆదివాసీ బంధువా, ఇక చర్చలతో సరిపెట్టేది లేదు. రాజ్యాంగ పోరాటం మొదలుపెడుతున్నాం. ఈ అంకెల మోసం, ఈ రాజ్యాంగ ఉల్లంఘనపై త్వరలోనే విజయవాడలో మేధోమథనం పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులు, ప్రతినిధులు, రాజ్యాంగ నిపుణులు, హైకోర్టు సీనియర్ న్యాయవాదులు మేధావులు, గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

## జూన్ 9న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లాకు రాక

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెలూరు–కలెక్టరేట్, జూన్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జూన్ 9వ తేదీన (మంగళవారం) నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 9వ తేదీ ఉదయం 9.35 గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి, ఉదయం 10.50 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారని తెలిపారు. అనంతరం ఉదయం 11.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, ఉదయం 11.15 గంటలకు గోలగమూడి రోడ్డులోని కనుపర్తిపాడు వద్ద ఉన్న వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.40 గంటల వరకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 10, 11, 12వ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12.50 గంటలకు వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్ నుండి బయలుదేరి, మధ్యాహ్నం 1.05 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌కు చేరుకుని, మధ్యాహ్నం 1.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి మధ్యాహ్నం 2.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మధ్యాహ్నం 2.20 గంటలకు తాజ్ తిరుపతికి చేరుకుని బస చేస్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అంకమ్మతల్లి దర్శనానానికి పెద్ద ఎత్తున భక్తులు



**రాపూరు,జూన్7ప్రభాతవార్త** మండలంలోని వెపినాపి గ్రామ దేవతైన పోతుకోండ అంకమ్మ తల్లి దర్శించుకునేందుకు ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు అంకమ్మ కోండకు చేరుకున్నారు. భక్తులు భక్తితో ప్రార్థిస్తే కోరిన కోరికలు నేరవేర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న అంకమ్మ తల్లిని దర్శించుకునేందుకు రాపూరు మండలం నుండే కాక జిల్లాలోని ఇతర మండలాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి ఆలయం వద్దకు చేరుకోని అమ్మవారికి పొంగళ్ళు పెట్టుకోని మొక్కులు చెల్లించుకోని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు ఆలయ అర్చక స్వాములు అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు.

## కొడవలూరు పోలీసేషన్లో కానిస్టేబుల్ ఏకఛత్రాధిపత్యం?

**- ఆరు, ఏడుళ్లుగా బదిలీ లేని వైనం.. ప్రశ్నిస్తే రాజకీయ బెదిరింపులా?**




**కొడవలూరు, జూన్ 2, ప్రభాతవార్త :** ప్రజల భద్రతకు ప్రతీకగా ఉండాల్సిన పోలీస్స్టేషన్లో ఓ కానిస్టేబుల్ గత ఆరు, ఏడు సంవత్సరాలుగా కొనసాగుతూ స్టేషన్ వ్యవహారాలపై పూర్తి పట్టు సాధించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాం నుంచి ఇప్పటి వరకు ఒకే చోట విధులు నిర్వహిస్తూ వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకున్నారని మండలంలో చర్చ సాగుతోంది. మాఫియాకు అండగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కోడివ్యర్థాల అక్రమ రవాణా, గ్రావెల్ దందా, బెల్టుషాపులు, వైన్షాపుల వద్ద జరుగుతున్న అక్రమాలు, డైమండ్ డబ్బా (గుండాట) వంటి వ్యవహారాలు సదరు కానిస్టేబుల్ కనుసన్నల్లోనే సాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ రవాణా వాహనాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను విస్మరించి, వాటికి పరోక్ష సహకారం అందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నా యి.

**ప్రశ్నిస్తే రాజకీయ అండతో బెదిరింపులా?** ఈ అక్రమాలపై ఎవరైనా ప్రశ్నిస్తే సదరు కానిస్టేబుల్ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. స్థానిక రాజకీయ నాయకుల అండను చూపిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచే స్తున్నారని, చట్టపరమైన చర్యల పేరుతో ఒత్తిడికి గురిచేస్తూ కొత్తగా వచ్చే అధికారులకు తప్పుడు సమా చారం అందిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**ప్రభుత్వ ఆదేశాలు గాలికేనా?** మూడేళ్ల పూర్తి చేసిన అధికారులు, సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, సదరు కానిస్టేబుల్ విషయంలో మాత్రం అవి అమలు కావడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా ఈ అంశాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు.

సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ నిబంధనలకు విరుద్ధంగా ఆరు, ఏడు సంవత్సరాలుగా ఒకే చోట కొనసాగుతున్న సదరు కానిస్టేబుల్ను వెంటనే బదిలీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఆయనపై వస్తున్న ఆరోపణలపై జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సంగం బస్టాండ్‌లోని దుకాణంలో చెలరేగిన మంటలు



**సంగం జూన్ 7 ప్రభాతవార్త** సంగం బస్‌స్టాండ్ సెంటర్‌లో ఓ దుకాణంపై భాగంగలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దుకాణంపైన అట్టలు ఉండడంతో ఓవర్ హీట్ వేక్ కారణంగా మంటలు చెలరేగి ఉంటాయని స్దానికులు వ్యఖ్యానిస్తున్నారు. అలాగే విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంతోననే అన్న అనుమానంతో వెంటనే స్పందించి పక్కనే ఉన్న విద్యుత్ వైర్లను కట్ చేసి విద్యుత్ సిబ్బంది ఎటువంటి నష్ట జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

## దువ్వూరు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



**సంగం జూన్ 7 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది .కోలగట్ల నుండి నెల్లూరు వైపు వెళుతు కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో నెల్లూరుకి చెందిన అల్లూరు మహేష్‌రెడ్డి అనే వ్యక్తికి స్వల్పగాయాలు అయ్యాయి. 108లో ఆసుపత్రికి తరలించారు.

## గురుకుల పాఠశాలలో పోకల్ స్ప్రేయింగ్



**సంగం జూన్ 7 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని పిహెచ్‌సి పరిధిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జిల్లా మలేరియా అధికారి ఎం సింహాచలం ఆదేశానుసారం స్దానిక వైద్యధికారి డాక్టర్ అశోక్ ,సబ్ యూనిట్ ఆఫీసర్ షేక్ ఖాదర్‌భాషా ఆద్వర్యంలో దోమల నివారణకు ఏసి ఎం 5 శాతం డబ్ల్యూపి మందును పోకల్ స్ప్రేయింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్బంగా సబ్ యూనిట్ ఆఫీసర్ మాట్లాడుతు కాలేజిలు మరియు స్కూల్ ఓపెన్ చేస్తున్న తరుణంలో పిల్లలకు హాస్టల్ల్ దోమల నుండి వచ్చే వ్యాధుల నివారించుట కొరకు ఈపోకల్ స్ప్రేయింగ్ నిర్వహించడం జరిగినది. దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో భాగా స్ప్రేయింగ్ హాస్టల్ మరియు కాలేజి నందరి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొనుట ద్వారా దోమల ద్వారా వ్యాప్తి చెందు వ్యాధుల నుండి తప్పించుకొనగలరని తెలిపారు.ఈకార్యక్రమంలో గుకుకుల పాఠశాల ప్రిన్సిపల్ సునీతమ్మ, స్టాఫ్‌నర్స్ ఆమని స్దానిక పిహెచ్‌సి హెల్త్ సూపర్‌వైజర్ ఎస్‌కె జలీల్ అహ్మద్ స్దానిక ఎఎన్‌ఎం అన్నమ్మ,హెల్త్ అసిస్టెంట్ టి మాదవరావు, ఆశా బుజ్జమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికంలో శ్రేష్టమైన మార్గం కర్మయోగం




**దగదర్తి, జూన్ 7, ప్రభాతవార్త** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా దగదర్తి మండలం లోని ఉప్పలపాడు దక్షిణమిట్ట, రామలింగాపురం, శ్రీరామపురం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీగత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంధాల ప్రచారంను ఇంటింటా నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషేద్దం అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానంను తెలియజేస్తుంది. ప్రతి ఒక్కరూ కర్మయోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని, మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని, వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని తెలిపారు. సంసార జీవితంలో ఉన్న గృహస్తులకు శ్రేష్టమార్గంగా కర్మయోగం కలదు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక- నెల్లూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు డి.సురమౌళి, నారాయణమ్మ, రామయ్య, ధనలక్ష్మీ శేఖర్, ప్రవీణకీర్తిశ్రీ, కేవీ రత్నం, అన్నపూర్ణ, జ్ఞానేశ్వర్, రాఘురామయ్య, సుమలత, అవినాశ్, సుదర్శనమ్మ, శ్రీదేవి, సుశీల్ కృష్ణ, డివి ప్రసాద్, కల్పన, లక్ష్మయ్య, నరసింహ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## 9న పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ



**ఉదయగిరి, జూన్ 7, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి ఎంపీడీవో కార్యాలయంలో9న పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో సుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి లైన్‌డి పార్టుమెంట్ అధికారులు, డిజిటల్ ఇంజనీరింగ్ సహాయకులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. శిక్షణకు వచ్చే వారు ఆధార్ కార్డు జిరాక్స్ ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నంబర్లు వెంట తీసుకురావాలని ఆయన అన్నారు.

## శ్రీ పేరంటాల్లమ్మకు పొంగళ్ళు



**చిల్లకూరు, జూన్ 7, ప్రభాతవార్త** మండలంలోని గుత్తావారిపాలెం గ్రామంలో స్వయంబుగా వెలసియున్న శ్రీశ్రీశ్రీ పేరంటాల్లమ్మకు గ్రామ పొంగళ్ళను పొంగించేందుకు గ్రామస్తులు సామూహికంగా మేళతాలాలతో తరలి వెళ్లారు. గుడిని పూలతో అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొంగళ్ళు పొంగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాలు మాజీ సర్పంచ్ చిట్టేటి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

## చేనేతల న్యాయమైన కోర్కెల సాధనకై ఈనెల 22న కలెక్టర్ ఆఫీస్ వద్ద శాంతియుత ధర్నా

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త - అగ్రికల్చర్** నెల్లూరు జిల్లా ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం నెల్లూరులోని మన హాస్పిటల్ చేనేత సన్నఘ కార్యాలయంలో ఐక్య కార్యాచరణ కమిటీ నేతలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్లు బండారు ఆనంద్ ప్రసాద్, పిల్లలమర్రి బాలకృష్ణ, పూర్ణచంద్రరావు, కమిటీ సభ్యులు కటికాల వెంకటేశ్వర్లు, పముజుల హరి, పముజుల శంకరయ్య తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఇందు కోసం ఈనెల 22వ తేదీన చేనేతల న్యాయమైన కోర్కెల సాధన కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని చేనేత కార్మికులు చేనేత ప్రముఖులు, పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నేత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు పింఛను పథకం అమలు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న జీఎస్టీని రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేతన్న నేస్తం పథకం అమలును ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ఉచిత కరెంటు మాత్రమే ఇచ్చి సర్దుబాటు చేస్తున్నారని, చేనేత పరిశ్రమపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సీనియర్ నాయకులు భూదాటి రాదయ్య, బడతల ప్రభాకర్, జానపాటి రామసుబ్బయ్య, చింతగింజల సుబ్రహ్మణ్యం, చొప్పా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 249 రూపాయల విలువ గలిగిన మొదటి రీఛార్జ్ కేవలం 51 రూపాయలకే




**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త - అగ్రికల్చర్** నెల్లూరు జిల్లా ప్రజల కోసం బిఎస్ఎన్ఎల్ నూతన ఆఫర్‌ను ప్రవే శపెట్టింది. 249 రూపాయల విలువ గలిగిన మొదటి రీఛా ర్జ్‌ను 51 రూపాయలకే అందిస్తున్నట్టు బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆఫర్ కేవలం ఈ నెలాఖరు వరకు మాత్రమే వర్తిస్తున్నట్టు చెప్పారు. ఈ ప్లాన్ ద్వారా ప్రతిరోజు అపరిమిత కాల్స్, డైలీ 2 జిబి డేటా, 100 ఎస్ఎంఎస్‌లు ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఈ సిమ్‌ను కొనుగోలు చేయదలచిన వారు నేరుగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో గానీ, బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సెంటర్ల వద్ద గాని, ఫ్రాంచై జీల వద్ద గాని లేదా రిటైలర్లవద్ద గాని, లేదా డైరెక్ట్ సెల్లింగ్ ఏజెంట్ల వద్ద గాని, లేదా బిఎస్ఎన్ఎల్ రోడ్ షోల వద్ద గాని పొందవచ్చన్నారు. అలాగే బిఎస్ఎన్ఎల్ సరికొత్త సదవకాశాన్ని కల్పిస్తున్నట్టు చెప్పారు. బిఎ స్ఎన్ఎల్ సిమ్‌ను ఎన్నడూ లేని విధంగా డోర్ డెలివరీ చేస్తున్నట్టు ప్రకటించారు. వెబ్ సైట్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇంటి వద్దకే సిమ్ డోర్ డెలివరీ చేస్తున్నట్టు తెలిపారు. సిమ్ బుకింగ్‌ను సాహజ్. బిఎస్ఎన్ఎల్.కో.ఇన్//సెల్ఫ్ కెవైసి హోమ్ డెలివరీ వెబ్ సైట్‌తో సులువుగా పొందవచ్చని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లా ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అసత్య ప్రచారాలను నమ్మొద్దు : కౌస్తుభం అశోక్ రెడ్డి



**తోటపల్లి గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త:** మండలంలోని ముంగలదొరువు గ్రామంలో ఆదివారం కౌస్తుభం రియల్టర్స్ ప్రతినిధులు వేగూరు అశోక్‌రెడ్డి, ఆయన భాగస్వామి రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సంస్థపై ఇటీవల వస్తున్న ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. సర్వే నంబర్లు 305, 305/1, 305/2, 308/1లలో తమకు 3 ఎకరాల 17 సెంట్ల భూమి ఉందని, దీనికి నూడా (నుడా) అనుమతులు, భూ మార్పిడి (కన్వర్షన్) ప్రక్రియలు పూర్తయ్యాయని తెలిపారు. భూములు కొనుగోలు చేసే ముందు 100 సంవత్సరాల పూర్వాపరాలను పరిశీలించి, పూర్తి ధ్రువీకరణ అనంతరమే కొనుగోలు చేస్తామని చెప్పారు. తమ వద్ద ఉన్న భూములకు సంబంధించిన పత్రాలు అన్నీ చట్టబద్ధమైనవేనని, ఫోర్జరీ డాక్యుమెంట్లంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. ఈ భూముల్లో ఎటువంటి పోరంబోకు భూమి లేదని, మొత్తం పట్టా భూమేనని వివరించారు. పట్టా భూమిలోని 18 సెంట్లను పంచాయతీకి 10 శాతం నిబంధనల మేరకు అందజేశామని తెలిపారు. తమ సంస్థపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తి తరచూ మాటలు మారుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తమ వద్ద ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, తమ వద్ద ఉన్న రికార్డులను సంబంధిత అధికారుల ద్వారా ధ్రువీకరించుకోవచ్చని పేర్కొన్నారు.

## సులభ బోధనకు డిఆర్పి మెళకువలు



వింజమూరు, జూన్ 7, ప్రభాతవార్త: విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభరీతిలో ఆసక్తికరంగా అర్థమయ్యేలా చెప్పడంలో ఉపాధ్యాయులు పాటించాల్సిన మెళ కువలను డిఆర్పి చలమయ్య వివరించారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎం శిక్షణ కార్యక్రమంలో నాలుగవ రోజు శిక్షణలో ఒకటి రెండు తరగతుల మారిన పాఠ్య పుస్తకాలు నూతన బోధనా పద్ధతులపై డిఆర్పి వివి చలమయ్య ఉపాధ్యాయులకు కీలక సూచనలు చేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభరీతిలో ఆసక్తికరంగా అర్థమయ్యేలా చెప్పడంలో ఉపాధ్యాయులు పాటించవలసిన పద్ధతులను వివరించారు నూతన సిలబస్‌కు అనుగుణంగా కథలో పాటలు ఆటలు పిఎల్ఎం ద్వారా బోధన సాగించాలని సూచించారు భాషా గణిత పునాది నైపుణ్యాలను పిల్లల్లో బలంగా నాటేందుకు వినూత్న పద్ధతులు అనుసరించాలని స్పష్టం చేశారు ఈ విద్యా సంవత్సరం నుంచి అమలులోకి వచ్చిన నూతన పాఠ్యపుస్తకాలతో పాటు విద్యార్థుల్లో చదవడం రాయడం గణితం చేసే పునాది సామర్థ్యాలు పెంపొందించడమే ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్గా వింజమూరు ఎంఈఓ 2 ఎం మధుసూదన్ రెడ్డి వ్యవహరించారు. డిఆర్పిలుగా కే మధుసూదన్ రెడ్డి మాల్యాద్రి సుబ్బారెడ్డి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

## స్థానిక ఎన్నికల నాటికి బలమైనశక్తిగా తీర్చిదిద్దుతాం



**వింజమూరు, జూన్ 7, ప్రభాతవార్త** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి భారతీయ జనతా పార్టీని వింజమూరు మండలంలో బలమైన శక్తిగా తయారు చేసేందుకు కృషి చేస్తామని బీజేపీ మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం వింజమూరు మండల బీజేపీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి, వింజమూరు మండల ఇన్‌చార్జి మారెళ్ల బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో పార్టీ వివిధ మోర్చాల కమిటీలను నియమిస్తామని తెలిపారు. మండల పదాధికారుల సమావేశం ప్రతి నెల 7వ తేదీన, మండల కార్యవర్గ సమావేశాలు మూడు నెలలకు ఒకసారి జరుగుతాయని వెల్లడించారు. అలాగే పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల పరిధిలో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తామని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలన చేపట్టి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ నెలలో ప్రతి ఒక్క కార్యకర్త అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి మాట్లాడుతూ ప్రతి నెల 7న జరిగే మండల పదాధికారుల సమావేశం, మూడు నెలలకు ఒకసారి జరిగే కార్యవర్గ సమావేశాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని పార్టీ చేపట్టే కార్యక్రమాలను తమ తమ ప్రాంతాలలో విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు నాగేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మల్లం కొండారెడ్డి, ఎం. రాంచంద్ర, మండల ఉపాధ్యక్షులు జి. మహేశ్వర్, డి. ప్రసాద్, మండల కార్యదర్శులు పి. విజయభాస్కర్, సోషల్ మీడియా కన్వీనర్ డి.నారాయణ రెడ్డి, నాయకులు ఈ. శ్రీనాథ్, గని రమణయ్య, నూతక్కి భాస్కర్, భువన సుబ్బారెడ్డి, వేమూరి లక్ష్మినారాయణ, రమణ రెడ్డి, శీలం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిపల్లిలో పిడుగుపాటు బీభత్సం

### - మేకల కాపరి అక్కడికక్కడే మృతి - కుటుంబంలో తీవ్ర విషాదం



**వరికుంటపాడు, జూన్ 7, ప్రభాతవార్త** వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఆదివారం మధ్యాహ్నం అకాల వర్షంతో కూడిన పిడుగుపాటు ఘటనలో మేకల కాపరి అక్కడికక్కడే మృతిచెందాడు. గ్రామానికి చెందిన అరవ రమణయ్య (40) మేకలను మేపేందుకు పొలాలకు వెళ్లిన సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిఈదురు గాలులతో కూడిన వర్షం ప్రారంభమైంది. రమణయ్య గ్రామ శివారులోని ఖాళీ ప్రదేశంలో మేకలను మేపుతుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో పిడుగు పడింది. ఆ పిడుగు రమణయ్యపై పడటంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. దూరంలో ఉన్న మరికొందరు కాపరులు గమనించి కేకలు వేసినా ఫలితం లేకపోయింది. మేకల కాపరిగా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న రమణయ్య ఆకస్మిక మృతితో భార్య, ఇద్దరు పిల్లలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. రమణయ్య మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు గ్రామస్థులు బోరున విలపించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## యాదవ పాలెం లో రోడ్ల పైన మురుగునీరు





**బిట్రగుంట జూన్ 7 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని యాదవపాలెంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా తయారయింది. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వల్ల వారు పట్టించుకోకపోవడంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. యాదవపాలెం లోని పోలేరమ్మ గుడి సమీపంలో ఈ పరిస్థితి నెలకొని ఉంది.ఈ ప్రాంతంలో రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుండడంతో తీవ్ర దుర్వాసన నెలకొని ఉంది. పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థని మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థులకు తీపి కబురు సంక్షేమ వసతి గృహాల్లో డైట్ చార్జీల పెంపు

**కోట,జూన్ 7 ప్రభాతవార్త** సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. నూతన విద్యా సంవత్సరంలో వసతి గృహాల్లో డైట్ చార్జీలను పెంచాలని నిర్ణయిచింది. రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలను అనుసరించి ఆహార చార్జీలను 10 నుంచి 15 శాతం వరకు పెంచనుంది. జూన్ 12 నుంచి పాఠశాలలు పునం ప్రారంభం కానున్న నేపథ్యంలో అప్పటి నుంచే పెంచిన ధరలను అమలు చేయాలని నిర్ణయించడంతో విద్యార్థులకు మేలు కలగనుంది.2023 తర్వాత డైట్ చార్జీలను అప్పటి ప్రభుత్వం దిగిపోయే ముందు సల్పంగా పెంచింది.ఆ ధరలతో మెనూ ప్రకారం విద్యార్థులకు షౌష్టకాహారం అందించడం నిర్వాహాకులకు ఇబ్బందిగా ఉండేది. జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో వసతి గృహాలు 70 ఉన్నాయి. బీసీ సవతి గృహాలు56 ఉన్నాయి. ఎస్టీ వసతి గృహాలు 15 ఉన్నాయి. వీటతో పాటు గురుకులాలు ,ఆశ్రమ పాఠశాలలున్నాయి. ప్రస్తుత నిర్ణయంతో వారందరూ లబ్ది పొందనున్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సేవలో మెట్టుకూరు



**బుచ్చి జూన్ 7 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఆదివారం జొన్నవాడలోని శ్రీమల్లికార్జు నస్వామి,కామాక్షితాయిని దర్శించుకున్నారు. దేవస్థాన సహాయ కమీషనర్ కార్యనిర్వహణ అధికారి ఆర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ధనుంజయరెడ్డి గోత్రనామాలతో పూజలు నిర్వహించి శేషవస్త్రంతో సత్కరించి తీర్ద ప్రసాదాలు అందజేశారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు.

## జొన్నవాడ కామాక్షితాయికి బంగారు మంగళ సూత్రాలు



**బుచ్చి జూన్ 7 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమలికార్జునస్వామి కామాక్షితాయికి హైదరాబాద్‌కు చెందిన శింగంశెట్టి సుబ్బారావు అమ్మవారి అలంకరణ నిమిత్తం 7 గ్రాములు 950 మిల్లీగ్రాముల బంగారు మంగళసూత్రాలు రెండుజతలు భక్తితోసమర్పించారు. ఈ సందర్బంగా దేవస్థానసహాయ కమీషనర్ కార్య నిర్వహణాధికారి అర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి దాత గోత్రనామాలతో శ్రీమల్లికార్జునస్వామికి, అమ్మవారికి ప్రత్యేకపూజలు చేయించి దాతలకు శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## కెపిఎల్ నుంచి ఐపిఎల్‌కు చేరుకోవాలి
## - వైసీపీ సిఇసి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి






**కోట, జూన్ 7 ప్రభాతవార్త** కోట ప్రీమియం లీగ్ క్రికెట్ క్రీడాకారులు ఐపిఎల్ స్థాయికి చేరుకోవాలన్నదే తన చిరకాల కోరిక అని వైసీపీ సిఇసి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం కోటలోని ఎవికెఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ముగిసిన క్రికెట్ పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మ్యాచ్‌లలో 8 టీమ్‌లు పాల్గొని ఆటల్లో చక్కని ప్రతిభ కనబరిచారని చెప్పారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులుగా చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతగా నిలిచిన వాకాడు వెపన్స్ జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.70 వేల నగదును, ద్వితీయ బహుమతి విన్నింగ్ వారియర్స్‌కు రూ.40 వేలతో పాటు షీల్డ్‌ను అందించారు. ఈ నగదును శ్యాంప్రసాద్‌రెడ్డి దాతృత్వంతోనే అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి, సునీల్‌రెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, మధురెడ్డి, మంగాపురం రమేష్‌బాబు, ఆర్గనైజర్లు సాయికృష్ణారెడ్డి, శ్రీకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** మహిళల స్వయం ఉపాధి సమాజానికి ఎంతో అవసరం అని ఆ దిశగా ప్రతి సేవాసంస్థ పనిచేయాల్సి ఉందని మాజీ కౌన్సిలర్ యువ న్యాయవాది పులి రజని పేర్కొన్నారు. శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం చేపట్టడం జరిగింది. ఐకేర్ మిషన్ వ్యవస్థాపకులు వద్దే శ్రీనాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయుడుపేట రోటరీ ప్రతినిధులు మునగాల క్రిష్ణారావు, రామ్మోహన్, హరిబాబు, శంకర్‌లాల్ తదితరులు పాల్గొని మాట్లాడారు. శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ మాదవి సమాజానికి నిస్వార్థంగా అందిస్తున్న సేవలపై అమెను అభినందించారు. అనంతరం ట్రస్ట్ ఛైర్మెన్ మాదవి మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ళుగా ప్రవాస భారతీయుడు మిందీ శ్రీనివాస్ సహకారంతో ఎంతో మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రవాస భారతీయులు అమర్, క్రిష్ణప్రసాద్, టీం శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు అందజేయడం విశేషమని పేర్కొన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా భారీగా 27కుట్టు మిషన్లు అందజేసే అవకాశం తమ సంస్థకు దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మెన్ రవిప్రకాష్, మాజీ ఏఎంసి డైరెక్టర్ పులి చక్రపాణి, విశ్రాంత బ్యాంకు అధికారి కమల్‌కుమార్, తోట చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతలకు అభినందనలు



**కోట, జూన్ 7 ప్రభాతవార్త** ఇటీవల వైసీపీ సిఇసి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు కోట మండలం విద్యానగర్‌లోని బాలభారతి స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఆ సందర్బంగా అత్యధిక రక్తాన్ని యువత నుంచి సేకరించడంలో కీలకపాత్ర పోషించిన దువ్వూరు సాయికృష్ణారెడ్డిని, పలగాటి సాయిరెడ్డిని పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాదర్తి రాధాకృష్ణారెడ్డి, వేణురెడ్డి, మధురెడ్డి, సునీల్‌రెడ్డి, రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామతీర్థం బీచ్ వద్ద సామూహిక యోగా
## - జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – కలెక్టరేట్:** ప్రముఖ పర్యాటక కేంద్రమైన విడవలూరు మండలం రామతీర్థం బీచ్ వద్ద సోమవారం ఉదయం 6 గంటలకు సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ 8న రామతీర్థం వద్ద, జూన్ 12న రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో థీమాటిక్ యోగా కార్యక్రమాలు, జూన్ 16న రామతీర్థం బీచ్, జూన్ 17న స్వర్ణాల చెరువు వద్ద ప్రత్యేక పర్యాటక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మానసిక ఆనందానికి, శారీరక దృఢత్వానికి యోగా ఒక దివ్యౌషధమని, ప్రజలందరూ ఈ సామూహిక యోగా కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని యోగాపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

## పాపిరెడ్డిపాలెంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**తోటపల్లి గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త** మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ యువత ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన దివంగత బక్కా పోలయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు బక్కా మస్తానయ్య గ్రామస్థుల సహకారంతో విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్యా అవకాశాల ద్వారానే తాను ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేసే అవకాశం పొందానని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ గ్రామ ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని మరింత పెంపొందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బక్కా మస్తానయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో దూపిలి ప్రసాద్, పుల్లగూర సుధీర్ కుమార్, ఎండ్లూరు నాగరాజు, కొల్లపూడి ఆనంద్, దూపిలి రోహిత్, మోహన్, కే. కృష్ణప్రసాద్, అబ్రహం లింకన్, జె. రాజేష్, జె. గోపీకృష్ణ, చిట్టేటి రమేష్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో సమానత్వ భావాల పెంపొందనకు అంబేద్కర్ విగ్రహం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

## వినూత్న బోధనపై దృష్టి సారించాలి



**కోవూరు, జూన7 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి చిన్నారులకు వినూత్న బోధనపై దృష్టి సారించాలని డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర నాయక్ అన్నారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఒకటి, రెండు తరగతులు బోధించే ఉపాధ్యాయుల కోసం ప్రవేశపెట్టబడిన జ్ఞాన ప్రకాశ్ శిక్షణ కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ప్రాథమిక విద్య ప్రమాణాలు పెంచడానికి ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేసేలా ప్రతి ఉపాధ్యాయుడు తగు చొరవ తీసుకోవాలన్నారు. చేపట్టే ఈ కార్యక్రమాలను ఒక ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అకడమిక్ మోనిటరింగ్ అధికారి సుధీంబాబు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యావ్యవస్థ మరింత బలోపేతానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలన్నింటిలో ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ కార్యక్రమాన్ని ప్రభావవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, రాష్ట్ర పరిశీలకులు జి. కోదండరామయ్య, కేఆర్‌పీ మానస, డీఆర్‌పీలు వేణుగోపాల్, శ్రీనివాసులు, వాసుబాబు, ఉన్నారు.

## సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌ను అభినందించిన యూనియన్ నేతలు



**కోవూరు, జూన7 ప్రభాతవార్త :** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లో పెండింగ్‌లో ఉన్న వేతనాల సవరణను పాలకవర్గం సమావేశంలో అమలుచేసి రెండవ సారి పదవి బాధ్యతలు స్వీకరించిన మెట్టుకూరు ధనుంజయరెడ్డిని ఆంధ్రప్రదేశ్ కోఆపరేటిక్ సెంట్రల్ బ్యాంక్ అసోసియేషన్ నాయకులు సీహెచ్ శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు శ్రీ విద్య, కార్యదర్శి సుబ్బారెడ్డలు కలిసి పుష్పమాల, శాలువా, బోకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు కూడా 30 రోజుల బోనస్ కూడా ఛైర్మన్ ప్రకటించారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు వర్ధన్, ఎస్ఎస్ భగవాన్, వెంకట్రావ్, సుబ్రహ్మణ్యం, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి



**కోవూరు, జూన7 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ జాతీయ రహదారి నుంచి ఎన్టీఆర్ కాలనీకి వెళ్లే రోడ్డు నిత్యం ప్రమాదాల బారిన పడుతూనే ఉంది. ఈ ప్రాంతంలో జాతీయ రహదారి నుంచి కాలనీకి వెళ్లే రోడ్డులో భారీ వాహనాల ప్రవేశం లేకుండా పెద్ద ఇనుప గేటును హైవే అధికారులు ఏర్పాటు చేశారు. అయితే ఈ రహదారిలో భారీ వాహనాలకు ప్రవేశం లేకపోవడంతో కొందరు అక్రమార్కులు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇనుప గేటును మెలితిప్పి పక్కన పడవేశారు. దీంతో ఈ రహదారి గుండా నిత్యం భారీ వాహనాలు రావడంతో రోడ్డు కూడా గతుకుల మయం అయి ప్రమాదాల బారిన పడుతోంది. ఈ విధంగా జరుగుతున్నా సంబంధిత హైవే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎన్టీఆర్ గిరిజన కాలనీ మీదుగా భారీ వాహనాలకు ప్రవేశం లేకుండా తగు చొరవ తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి వై. జె.పద్మశ్రీ ఆధ్వర్యంలో
## ఆహార భద్రత దినోత్సవం



**ముత్తుకూరు, జూన్ 7, ప్రభాతవార్త :** కృష్ణపట్నం పంచాయతీలో వున్న గోపాలపురం గ్రామంలో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవంను హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్య దర్శి, సీనియర్ సివిల్ జడ్జి వై. జె.పద్మశ్రీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వై.జె. పద్మశ్రీ మాట్లాడుతూ ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 7న నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆహారం ద్వారా సంక్ర మించే వ్యాధులను నివారించటం, గుర్తించటం వంటి అంశాలు నిర్వహించడంపై ప్రపంచ వ్యాప్తంగా అవ గాహన పెంచటానికి ఆహార భద్రత దినోత్సవం జరుపుకుంటామన్నారు. అందువల్ల మనం తినే ఆహారం సురక్షితంగా ఉండేలా చూసుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. అలాగే న్యాయసహాయం భారతదేశం లో వ్యక్తులు మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ, ఖర్చులతో కూడిన పని అన్నారు. సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరనే ఉద్దేశంతో 39 (అ) రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం ఒక చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలకు ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, నిరక్షరాశులకు, అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయసహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా అధికార సంస్థల ఏర్పరచి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, మహిళలకు అందజేయాలని సంకల్పించిందని తెలిపారు. అలాగే మీకు ఏమైనా అవసరం అయితే తమ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాయర్ బాబి రెడ్డి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గోపాల్ రెడ్డి, పారా లీగల్ వాలంటరీ ఫసల్ వేణుగోపాల్, కోర్టు సిబ్బంది మోషే, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా నజీర్ భాయి సేవలు




**కోవూరు, జూన్ 7, ప్రభా తవార్త** కోవూరు మండలంలోని నిరుపేదల సమస్యలుపై నిత్యంపోరాటం జరిపే కమ్యునిస్టు నాయకులు షేక్ నజీర్‌భాయి సేవలు గర్వకారణం అని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. పట్టణంలోని కోవూరు స్టౌవ్‌బీడి కాలనీలో ఆదివారం నజీర్‌భాయి సంతాపసభ నిర్వహించారు. పిసిఎం సీనియర్ నాయకులు షేక్ బాబు మాట్లాడుతు నజీర్ భాయ్ పేదలకు ఇంటి స్దలాలు పంపీణి కోసం భూపోరాటంసారా వ్యతిరేఖ పోరాటాలలో ఆయన అందించినసేవలు కొనియాడారు. సిపిఎం రాష్ట్ర నాయ కులు బాస్కర్,ఆవాజ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్.రషీర్,సిపిఎం మండలం కార్యదర్శి జి. బుజ్జయ్య పాల్గోన్నారు.

## రాపూరు యంపీడీఓగా పి.వసుంధరమ్మ



**రాపూరు,జూన్7ప్రభాతవార్త** రాపూరు మండల అభివృద్ధి అధికారిగా పి. వసుందరమ్మ ఆదివారం బాధ్యతలు స్వీ కరించారు. ప్రకాశం జిల్లాలో పరిపాలనాధికారిగా పనిచే స్తూ పదోన్నతిపై యంపీడిఓ అయ్యారు. దీంతో ఆమెను నెల్లూరు జిల్లాకు కేటాయించారు. జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు ఆమెనురాపూరు యంపీడీఓగా నియమించడంతో ఆమె మండల పరిషత్ కార్యలయంలో బాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన యంపీడీఓ వసుందరమ్మక కార్యలయం పరిపాలనాధికారి దశరధ రామిరెడ్డి అభినందనలు తెలిపారు.

## యోగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ జిల్లా
## సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం** అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21ను పురస్కరించు కొని నిర్వహిస్తున్న ముందస్తు కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఆధ్వర్యంలో నెల్లూరు స్వర్ణాల చెరువు వద్ద ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం ఆదివారం పాల్గొ న్నారు. ఈ సందర్బంగా జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘ వేంద్రం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యో గా దినోత్సవ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విద్యుత్ శాఖ ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి విజన్-2047లో భాగంగా సంపన్నమైన, ఆరోగ్యకరమైన, ఆనందకరమైన ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే జూన్ 21న నిర్వహిం చనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. విద్యుత్ శాఖలోని ప్రతి అధి. కారి, ఉద్యోగి యోగా అలవాటు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు విద్యుత్ భవన్‌లో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్.ఈ. కార్యక్రమం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు 0861-2320427 నెంబర్‌లో నిర్వహించబడుతుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం తెలిపారు. అలాగే, ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ప్రతి సోమవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ సిఎండీ కార్యక్రమాన్ని ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకు 8977716661 నెంబర్‌లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్.ఈ. రాఘవేంద్రం కోరారు.

## ఆంజనేయ స్వామి ఉత్సవాలకు కాకాణికి ఆహ్వానం



**నెల్లూరు,జూన్ 7, ప్రభాతవార్త – వైద్యం** పొదలకూరు గ్రామంలోని మారుతీనగర్‌లో వెలసి ఉన్న, శ్రీ వీర అభయ ఆంజనేయ స్వామి వారి హనుమ జయంతి అనంతరం, నాలుగో వారం, జూన్ 9 తేదీ మంగళవారం నిర్వహిస్తున్న విశేషపూజా కార్యక్రమాలకు మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డిని రెడ్డి జన సేవా సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. జూన్ 9వ తేదీ మంగళవారం తప్పక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటానని, తనను ఆహ్వానించిన రెడ్డి జన సేవా సంఘం ప్రతినిధులకు కాకాణి గోవర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు.